


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్

## కామారెడ్డి



శుక్రవారం 2 మే 2025 5 పేజీలు


# ఎండలు..బాబోయ్ ఎండలు...

# వడ దెబ్బతో..తస్మాత్ జాగ్రత్త..





- వడదెబ్బ తగలకుండా రక్షణ చర్యలు
- పిల్లలు,వృద్ధులు ఎండకు జాగ్రత్త
- ఉదయం నుండి దంచి కొడుతున్న ఎండలు

2లో

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఎండాకాలంలో సూర్యుడి తాపం రోజు రోజుకూ పెరుగుతూ ఉంది. ఉష్ణోగ్రతలను నిర్లక్ష్యం చేస్తూ ఎక్కువగా ఎండలో తిరిగితే వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంది.ఎండలో ఎలాంటి రక్షణ లేకుండా తిరిగితే వడదెబ్బ తగులుతుంది. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే ఒక వ్యవస్థ సహజంగానే మన శరీరంలో ఉంటుంది. ఈ వ్యవస్థ బలహీనపడినప్పుడు ఉష్ణోగ్రత అదుపు తప్పి వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంటుంది.



## ప్రజల అవసరాలకు

# అనుగుణంగా పనిచేయాలి

### - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య,కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రజలకు అనుకూలంగా పనిచేయాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర అన్నారు. ఆయన గురువారం నసురుల్లాబాద్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లో రికార్డ్స్,రిసెప్షన్ స్టేషన్ రైటర్, టెక్ టీం,ఎస్హెచ్ఓ, మెయిన్ రెస్ట్ రూమ్,లాకప్ రూమ్,స్టేషన్ పరిసరాలు, పార్కింగ్ ప్రదేశాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాల్లో హల్లాదకర వాతావరణం ఏర్పాటు చేయాలన్నారు. 100 కాల్స్ కు వెంటనే స్పందించి పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. పోలీస్ సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రాపర్ గా బ్లూ కోర్ట్, పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. మండలంలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు.తరచుగా గ్రామాలను సందర్శించి (మిగతా 2లో)

## ఆర్ కృష్ణయ్య ను ఘనంగా సన్మానించిన

# కామారెడ్డి జిల్లా బీసీ నాయకులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించడంలో కీలకంగా వ్యవహరించిన సందర్భంగ హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో M.P.( రాజ్య సభ), జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు,బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య గారిని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షు లు గుజ్జ సత్యం గారిని మర్యద పూర్వకంగా కలిసి సన్మణించిన బీసీ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత, బీసీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల శంకర్, బీసీ యూత్ జిల్లా అధ్యక్షులు శ్రా వణ్ కుమార్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి రాజేందర్ , కూచి పెంటయ్య ,వివిధ జిల్లాల నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.





## భవిష్యత్ తరాలకు

# స్ఫూర్తి మేడే

### - సిఐటియు

### - ఘనంగా మేడే ఉత్సవాలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో మున్సిపల్ ఆఫీస్ ముందు సిఐటియూ జిల్లా కార్యదర్శిచంద్రశేఖర్ 139 వ మే డే జెండాను ఆవిష్కరించారు వారు మాట్లాడుతూ చికాగో నగరంలో 8 గంటల పని కోసం పోరాటం జరిగింది ఆ పోరాటంలో అనేకమంది కార్మికులు చనిపోయారు ఆ పోరాట స్ఫూర్తితో వేలాది మంది కార్మికులు రోడ్డుపై వచ్చి ఎనిమిది గంటల పందినా నివ్వాలని పోరాటం చేశారు. పోలీస్ కాన్పుల్లో కార్మికులు చనిపోతూ చనిపోతూ చొక్కాను వారి రక్తంలో ముంచి భవిష్యత్ తరాలకు ఈ మేడే కావాలని మార్గదర్శకం కావాలని ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని వారు మరణించారు.ఆరోజు వారి సాధించిందే 8 గంటల పని దినం (మిగతా 2లో)

మే డే సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో

# కార్మిక జెండాలు ఎగరవేసిన పలు సంఘాల కార్మిక నాయకులు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలో, పట్టణ కేంద్రంలో ఆయా కార్మికుల నాయకులు మే డేను పురస్కరించుకొని కార్మికుల జెండాను ఎగరవేసి మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మండలంలోని మౌలాన్ ఖేడ్ గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల నాయకుడు కుశల కంటి సాయిలు, ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉప్పరి సంఘం నాయకులు  అశోక్, మర్లు సాయిబాబాల ఆద్వర్యంలొ భవన నిర్మాణ కార్మికుల జెండా. ఆవిష్కరణ కార్యక్రమంలో జెండా ఎగరవేసి. మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు. మర్లు. సాయి బాబు, కుశలకంటి సాయిలు, ఉప్పరి సంఘం జిల్లా నాయకులు



అశోక్, అబ్దుల్ రజాక్  మాట్లాడుతూ మే డే ప్రపంచ కార్మికుల పండగ. కార్మికుల శ్రమ ద్వారా అపార సంపద పోగేసుకుంటున్న పెట్టుబడిదారులు వారిని కనీసం మనుషుల్లాగా కూడా చూడని దారుణమైన రోజులవి. అప్పట్లో రోజుకు 12 గంటల వరకు కార్మికులు పనిచేసేవారు. ఈ పరిస్థితుల్లో కార్మికులు తిరుగుబాటు బావుటా ఎగరేశారు. ఇందులో ముఖ్యమైంది రోజుకు ఎనిమిది గంటల పని హక్కు. ఈ హక్కు కోసం కార్మికులు పోరాడి విజయం సాధించారు. ఈ పోరాటంలో భాగంగా వందలాది మంది కార్మికులు ప్రాణాలర్పించారు. 1886 మే మూడో తేదీన చికాగో లో  పోలీసు కాల్పుల్లో ఒక వైపు రక్తం చిందుతుంటే మరో వైపు ఆ రక్తంలో తడిసిన ఎర్రబట్టను తమ జెండాగా కార్మికులు ప్రాణానికి. తెగించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఎల్లారెడ్డి మండల కమిటీ. అధ్యక్షులు. మార్లు సాయి బాబు,ఉపాధ్యక్షులు సాయిలు కోశాధి కారి, దుర్గా సింగ్ లక్ష్మణ్. కార్యదర్శి గణేష్, ప్రచార కార్యదర్శి. కరీం. మాజీ అధ్యక్షులు. శ్యామ్. ప్రతాప్. మైపాల్. శ్యామ్ మేస్త్రి, సంగమే శ్వర్ మేస్త్రి, వేణు ఎలక్ట్రిషన్, పిట్ల రాజు, హను మంతు, మైపాల్ చంద్రశేఖర రావు సతీష్ శ్రీనివాస్, బాలరాజు రాము పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

**- పాల్గొన్న సీనియర్ నాయకులు వీఎల్ నరసింహారెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

139 మేడే ఉత్సవాలను సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా అన్ని కార్యాలయం ముందు ఎర్ర తోరణాలతో అలంకరించడం జరిగింది. మే డే స్ఫూర్తితో చికాకు అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది 1886 అమెరికా చికాక నగరంలో జరిగిన 20 గంటలు పని దినాన్ని 12 గంటలకు నాటు కార్మికులు వారి ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా రక్త తర్పణంలో అమరులైన అమరవీరులకు జోహార్లు అర్పించడం జరిగింది. వారి ఆశయాలు నిరంతరం కొనసాగిస్తామని ప్రార్ధన నిర్వహించడం జరిగింది సందర్భంగా కామారెడ్డి జిల్లాలో కామారెడ్డి టీచర్స్ కాలనీ లో ఆఫీస్ కార్యాలయము స్థలంలో సిపిఐ జెండా ఎగురవేసిన సిపిఐ సీనియర్ నాయకులు వి ఎల్ నరసింహారెడ్డి ప్రముఖ న్యాయవాది మరియు ఏఐటీయూసీ రాష్ట్ర సీనియర్ నాయకులు ముఖ్య అతిథిగా రావడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ



జిల్లా కార్యదర్శి ఎల్. దశరథ్ ఏ ఐ టి యు సి కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి బాలరాజు ప్రవీణ్ రాజిరెడ్డి శివ ప్రసాద్ సాగర్ రాజేందర్ రాజమణి నర్సింలు శివయ్య రాజు ఈ కార్యక్ర మంలో 100 మంది పాల్గొన్నారు అనంతరం పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద సిమెంట్ సాల కామాలీలు మేడే జెండాను ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి బాల్రాజ్ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయ కులు ఎల్. దశరథ్ కామారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో కార్మికులు రఫిక్ సందీప్ ప్రవీణ్ బాలరాజు దయాకర్ రాజేశ్వర్ వీరేందర్ లక్ష్మి పాజియా అనిత విజయలక్ష్మి భారతి ఫాతిమా జమున భరత్ రాజయ్య రాములు 70 మంది కార్మికులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అనంతరం కామారెడ్డి మున్సిపల్ ఆఫీస్ ముందు వాటర్ సెక్షన్ మరియు మున్సిపల్ ఆఫీస్ ముందు ఏఐటీయూసీ జెండాను విఎల్ నరసిం  హారెడ్డి గారు జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 44 చట్టాలను నాలుగు కోట్లుగా చేయడానికి మరోసారి ప్రయత్నం చేస్తున్నారని అదేవిధంగా కంగారు పేరుతో ఆదివాసులను ఖనిజ సంపద కోసం అంబానీ ఆదోనిలకు దేశ కేంద్రమంత్రి హెూంమం( కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. విప్లవ అభివందనలతో ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్ దశరథ్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాలరాజు

# ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మోదీకి పాలాభిషేకం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో బిజెపి అనుబంధ సంఘమైన ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో గురువారం రోజున ప్రధానమంత్రి మోడీకి పాలాభిషేకం నిర్వహించారు.నిన్న జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో జనగణనతో పాటు కులగణన చేయాలని నిర్ణయించిన మేరకు హర్షం వ్యక్తం చేస్తూ ఓబీసీ మోర్చా రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ గంధ మల్ల ఆనంద్ గౌడ్ గారి పిలుపు మేరకు ఓబీసీ మోర్చా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు తోట బాలరాజు అధ్యక్షతన ఓబిసి పట్టణ అధ్యక్షులు ఉప్పు లక్ష్మీపతి ఆధ్వర్యంలో భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ  చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఇట్టి కార్యక్ర మంలో బిజెపి. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంజిత్ మోహన్ గారు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతరాజు వెంకటేష్ పెరిక, గోపు స్వామి  ఓబిసి పట్టణ ప్రధాన బిజెపి పట్టణ అధ్యక్షులు మోటో శ్రీకాంత్, ఒబిసి పట్టణ ప్రధాన కార్యదర్శి కానకుంట గోవర్ధన్, జిల్లా అధికార ప్రతినిధి అవధూత నరేందర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నంది వేణు, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ప్రవీణ్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎంకే రామచంద్రం obc పట్టణ ఉపాధ్యక్షులు పి.బి లింగం, ఓబీసీ పట్టణ కార్యదర్శి రాజేం దర్రావు బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు రజనీకాంత్, బిజెపి సీనియర్ నాయకులు అల్లం ప్రభాకర్ రెడ్డి, ఏనుగు శ్రీధర్ రెడ్డి బిజెపి నాయకులు ఓబిసి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు పట్టణ అధ్యక్షులు మోటూరి శ్రీకాంత్ మరి ఓబిసి అధ్యక్షులు తోట బాలరాజు మరియు పెరిక వెంకటేష్ మాట్లాడుతూ జనగణనతో పాటు కుల గణన చేయాలని కేబినెట్లో మోడీ తీసుకున్న నిర్ణయానికి తాము సంతోషం వ్యక్తం చేస్తూ మోడీకి పాలాభిషేకం చేశామని ఈ నిర్ణయము భారతదేశ ప్రజలు హర్షించదగినది అని, తెలంగాణలో కాంగ్రెస్ చేసిన కులగనన అస్తవ్యస్తంగా అడ్డదిడ్డంగా తప్పులు తడకగా ఉన్నదని, ఇప్పుడు కేంద్రం చేపట్టబోయే జనగణన మరియు కులగనన తో అన్ని వర్గాల యొక్క జనాభా పై స్పష్టత వచ్చే అవకాశం ఉందని దాని ప్రకారమే ప్రభుత్వ పథకాలు ఇతర స్కీములు వర్తింప చేయబడతాయని,ఇలాంటి సాహసోపేత నిర్ణయం మోడీ గారికె సాధ్యమని గత ప్రధానులెవ్వరు ఇలాంటి ధైర్యం చేయలేదని పేర్కొన్నారు.

# ఆలయ డబ్బులు చోరీ చేసిన నిందితుడిపై చర్యలు తీసుకోవాలి

**సూర్య- భిక్కనూర్**

మండల కేంద్ర శివారులోని సిద్ది రామేశ్వర ఆలయంలో గత నెల 22వ తేదీన భక్తులు సమర్పించిన కట్న కానుకల హుండీ లెక్కింపు సందర్భంగా ఆలయంలో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్న బాల్యాల లక్ష్మీనారాయణ భక్తులు సమర్పించిన డబ్బులను దొంగతనం చేసిన ఇప్పటివరకు ఆలయ ఈవో శ్రీధర్ చర్యలు తీసుకోకపోవడం పట్ల బిజెపి మండల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఆలయ ఈవో కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం సమర్పించారు. భక్తులు సమర్పించిన కట్న కానుకలను దొంగతనం చేసిన బల్యాల లక్ష్మీనారాయణపై పోలీస్ స్టేషన్లో ఇప్పటివరకు ఎందుకు ఫిర్యాదు చేయలేదని, డబ్బుల దొంగతనం విష యంలో ఇంకా ఎవరైనా ఆలయ ఉద్యోగుల హస్తం ఉంటే దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉద్యోగులు విచారణ జరిపించి తగు చర్యలు తీసుకో వాలని, లేనిచో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి తిరుమలేష్, ఉపాధ్యక్షులు నాగర్తి నరేందర్ రెడ్డి,ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు చినోళ్ల శంకర్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు యాదగిరి గౌడ్, ఏక్ నాథ్, రంజిత్, మెట్టు స్వామి, వినయ్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# కార్మికులు హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ పిలుపు**

**సూర్య లింగంపేట్**



హక్కుల కోసం కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ అన్నారు.ఆయన గురువారం లింగంపేట్ మండల కేంద్రంలో 139 మేడే పురస్కరించుకొని జెండా ఆవిష్కరించి మేడేను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో కార్మికులు హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.గతంలో సాధించుకున్న హక్కులు, చట్టాలను బిజెపి మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని దుయ్యబట్టారు.ఉన్న చట్టాలను రక్షించు కునేందుకు పోరాటాలే శరణ్యమని కార్మికులందరూ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. బిజెపి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను తుంగలో తొక్కి 4 లెబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మిక హక్కులను తొలగిస్తుందని మండిపడ్డారు.మేడే స్ఫూర్తిగా మే 20 వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మికులు అందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాస్కర్,నాన్య,రెడ్డిసింగ్,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఎండలకు కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలి

**- ఎంపీడీవో నరేష్**

**సూర్య లింగంపేట్**

ఎండలకు జాగ్రత్తలు తీసుకోవాలని లింగంపేట్ ఎంపీడీవో నరేష్ ఉపాధి కూలీలకు సూచించారు. ఆయన గురువారం లింగంపేట్ మండలంలోని బాణపూర్ తండా,కోర్పోల్ గ్రామాలను సందర్శించారు.బానాపూర్ తండాలో కూలీలు చేపట్టిన ఉపాధి హామీ ఫిష్ పాండ్ పనులు పర్శిలించి ఎంత మంది లేబర్ పనుల్లో పాల్గొన్నారని హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. కోర్పోల్ గ్రామంలో నర్సరీ,శానిటేషన్ పనులు పర్శిలించారు.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ కొలతల ప్రకారంగా కూలీలకు డబ్బులు చెల్లించా లన్నారు.కూలీల శాతం పెంచి వారికి పనులు చూపించాలని క్షేత్ర సహా యకులకు సూచించారు.కూలీలు ఉదయం పూట పనులకు వచ్చి ఎండ కాకముందే ఇంటికి వెళ్లాలని తెలిపారు.నర్సరీలో పెట్టిన ప్రతి మొక్కను కపాడాలన్నూరు.గ్రామంలో చేపట్టిన మురికి కాలువలను ఏపట్టికప్పుడు తొలగించాలన్నారు. వీరి వెంట పంచాయతీ కార్యదర్శులు,రవికాంత్ ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు కాళిదాస్, కూలీలు పాల్గొన్నారు.

# భార్య భర్తల గొడవలు మనస్థాపం చెంది బంగ్లా పైనుంచి దూకి యువతి ఆత్మహత్య

**- భర్తపై కేసు నమోదు పోలీసుల దర్యాప్తు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జగ్గయ్యపేట మండలము, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన బండి ఏ పసుపులేటి పూజిత అను ఆమెకి, అదే మండలానికి చెందిన పసుపులేటి సాయి కి ఇచ్చి తేదీ 23/8/24 నాడు వివాహం జరిపించగా, వారిద్దరు కూడా కామారెడ్డి అశోక్ నగర్ లో నివాసం ఉంటున్నారు. అయితే గత కొన్ని రోజుల నుండి పసుపులేటి సాయి, వేరే ఒక ఆమెతో ఫోన్లో మాట్లాడుతున్నాడనే విషయం మీద అతని భార్య అయిన పూజిత అతడిని ప్రశ్నించగా, భార్యాభర్తల మధ్యన గొడవ జరిగిందని, అదేవిధంగా వివాహ సమయంలో ఒప్పుకున్న అర ఎకరం భూమి రిజిస్ట్రేషన్ చేసే విషయంలో కూడా గొడవ జరిగిందని,  తేదీ



30-4-2025 నాడు రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో తన కూతురు పూజిత, అల్లుడు సాయి ఇద్దరు కూడా ఇదే విషయంలో గొడవ పడినారని, ఆ విషయాన్ని మనసులో ఉంచుకొని, తనని ప్రతి విషయంలో భర్త సాయి ఇబ్బంది పెడుతున్నాడని మనస్థాపం చెంది బిల్డింగ్ పైకి ఎక్కి తనంతట తానుగా గాని లేదా మరేదైనా కారణం చేతగాని, బిల్డింగ్ పైనుంచి కిందపడి తీవ్ర రక్త గాయాలు చనిపోయినట్లుగా, పూజిత తండ్రి అయిన కృష్ణారావు ఇచ్చిన దరఖాస్తుపై, ఆమె భర్త అయిన సాయిపై కేసు నమోదు చేయడం జరిగింది.పోస్టుమార్టం అనంతరం మృతురాలి శవాన్ని అంత్యక్రియల గురించి వారి బంధువులకు అప్పగించడం జరిగింది.

# మే డే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడుదాం

**- లేబర్ కోట్ల రద్దుకై కేంద్ర ప్రభుత్వంతో పోరాడుదాంజిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మేడే సందర్భంగా కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం కార్మికులను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.కార్మికులకు ఉద్యోగ భద్రత లేదని కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను రద్దుచేసి కొత్త 4 లేబర్ కోడ్ లను తీసుకురావడం కార్మిక ద్రోహం అని అన్నారు వీటికి నిరసనగా మే 20న దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. దేశంలో 47 కోట్ల మంది శ్రమజీవులలో కేవలం ఏడు కోట్ల మంది కార్మికులకు మాత్రమే ఉద్యోగ భద్రత తగిన వేతనాలతో జీవిస్తున్నారని మిగతా వారు బతుకు భద్రత లేక కొట్టుమిట్టాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కోర్టుల గురించి గొప్పలు వల్లించే కేంద్ర ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం అనే



సుప్రీంకోర్టు తీర్పును ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు చివరికి కార్మికులు జీవించడానికి సరిపడే వేతనాలు ఇవ్వాలని పోరాడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో బిజెపి కేంద్ర ప్రభుత్వం 15 చట్టాలను అడ్రస్ లేకుండా చేస్తూ మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోట్స్ ఆమోదించి అమలు చేయడం వల్ల కార్మికులు యజమానులకు కట్టు బానిసలుగా మారుతారని అన్నారు సమ్మె వేతనాల గురించి బేరసరాలు లేకుండా చేయడం అధిక పని గంటలు నియమిత కాలపరిమితి గల ఎంప్లాయ్మెంట్ ఉండే విధంగా నిబంధనలు పరిశ్రమల మూసివేత కార్మికుల తొలగింపునకు సులభ త ర అవకాశాలను కోర్సులో పొందు పరచాలని అన్నారు ఇది పూర్తిగా కార్మికుల హక్కులను హరించడమే అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు అసంకటిత కార్మిక వర్గానికి ఏ విధమైన సామాజిక భద్రత లేదని అన్నారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్లు కార్మికుల రైజేషన్ చేసి ప్రభుత్వమే కార్మికుల రిక్రూట్మెంట్ చేసుకోవాలని ఏజెన్సీ వ్యవస్థలను రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రతకై జీవించడానికి సరిపడే వేతనాలు పెన్షన్ పెంపు కార్మిక వ్యతిరేక లేబర్ కోర్సు అమలు నిలుపుదల కోసం మే డేస్ పూర్తిగా మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పోరాటానికి సిద్ధం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్ సిఐటియు నాయకులు రాజ నర్సు ప్రభాకర్ మహబూబ్ సంతోష్ ప్రవీణ్ ప్రభు దీవెన శివ రాజవ్వ సువర్ణ సాయవ్వ రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో మండల్ సెకండ్ టాపర్గా మెరిసిన రేణుక

**సూర్య ఎల్లారెడ్డి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్షా ఫలితాలను బుధవారం మధ్యాహ్నం విడుదల చేసింది. ఈ ఫలితాలు ఎల్లారెడ్డి మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న మొత్తం 718 మంది పదవ తరగతి విద్యార్థులకు గాను 674 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎల్లారెడ్డి ఎంఈఓ రాజులు తెలిపారు. ఎల్లారెడ్డి మండల పదవ తరగతి ఫలితాల్లో బాలికలదే పై చేయిగా నిలిచినట్లు తెలిపారు. వై. హిమగిరి 600 మార్కులకు గాను 576 మార్కులు సాదించి మండల టాపర్ గా నిలిచింది. రేణుక స్కూల్ విద్యార్థిని చందన 600 మార్కులకు 572, చందన 600 మార్కులకు గాను మార్కులు సాదించి మండల సెకండ్ టాపర్ నిలిచారని దీంతో పాఠశాల ప్రిన్సిపల్స్, పడాల శంకర్ అభినందించారు.

**- పది ఫలితాల్లో మెరిసిన మోడల్ విద్యార్థులు**







ఎల్లారెడ్డి మండలంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో డి. మానస 600 మార్కులకు గాను 568 మార్కులు, డి. పింకీ బాయి. 600 మార్పులకు గాను 568 మార్కులు, కే అంజలి 600 మార్కులకు గాను 563 మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ తెలిపారు. దీంతో మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపల్ అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు. పది ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రభుత్వ పాఠశాలలు అదేవిధంగా ఎల్లారెడ్డి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లుట్ల, అన్నసాగర్ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు పది ఫలితాల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎల్లారెడ్డి ఎంఈఓ రాజులు తెలిపారు. గండిమాసానిపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న డి. మంజుల 600 మార్కులకు గాను 525 మార్కులు, వెలుట్ల జిల్లా పరిషత్ పాఠశాలలో వై ప్రవళిక 600 మార్పులకు గాను 511 మార్కులు, కే అర్చన 600 మార్పులకు గాను 499 మార్కులు, బి.శ్రీకాంత్ 600 మార్కులకు గాను 454 మార్కులతో పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబడిచినట్లు ఎంఈఓ రాజులు తెలిపారు. దీంతో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లితండ్రులు అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు సన్మానం

**సూర్య- బిక్కనూరు**



ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ సిబ్బందికి, పారిశుద్ధ కార్మికులను పట్టణ కాంగ్రెస్ నాయకులకు శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల కార్మికుల పట్ల సానుకూలంగా వ్యవహరించి, వారికి కనీస వేదానాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. కార్మికుల కోసం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కార్మికులకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లింబాద్రి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్యాల సుదర్శన్, మండల యుత్ అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేష్, సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య,మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కోటాన్ స్వామి, సీనియర్ నాయకులు నీల ఆంజనేయులు,యాదగిరి పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల అధ్యక్షుడు శశికాంత్ రెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**




శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం. అని విద్యుత్ ఉద్యోగుల 1004 అధ్యక్షుడు శశికాంత్ రెడ్డి అన్నారు గురువారం ఎల్లారెడ్డి విద్యుత్ సబ్స్టేషన్ కార్యాలయం ఆవరణలో విద్యుత్ ఉద్యోగుల అధ్యక్షుడు శశికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులు మే డే ను పురస్కరించుకొని కార్మిక జెండాను ఎగురవేశారు ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగుల అధ్యక్షుడు శశికాంత్ రెడ్డి మాట్లాడుతూ మే డే కార్మికుల ఐక్యత, పోరాటా లకు నిదర్శనంగా నిలుస్తుందనీ.ఐక్యతకు నిదర్శనం మే డే.అనిఅన్నారు మే డే ఏర్పాట్లలో కార్మికులు.అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా విద్యుత్ ఉద్యోగులు ఉపాధ్యక్షుడు రాజా గౌడ్, సెక్రటరీ కాశిరాం, అడిషనల్ సెక్రటరీ అమ్రూ నాయక్, బాలకిషన్ గౌడ్, పాండు, యూనియన్ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున వేడుకల్లో ఆ పాల్గొన్నారు

# అనుమానాస్పదంగా మహిళా మృతి

**- హత్య చేశారని భర్త ఆరోపణ దేవునిపల్లి ఎస్ఐకి ఫిర్యాదు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి మండలంలోని దేవుని పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల నరసన్నపల్లి గ్రామ శివారులో గల తమ పొలంలో కురివేసుకొని మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. దేవునిపల్లి పిఎస్ పరిధిలో నరసన్న పల్లి గ్రామంలో చిదుర గంగారెడ్డి గారు ఇచ్చిన ఫిర్యాదు ఏమనగా తన భార్య అయిన చతుర కవిత నిన్నటి రోజు సాయంత్రం ఇంటికి రాకపోగా అతను బాయి దగ్గరికి వెళ్లి చూడగా తన భార్య అనుమానాస్పద స్థితిలో పడి ఉండడం చూసి వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వగా వెళ్లి చూసి, దాని విషయమై ఈ ఇచ్చిన దరఖాస్తు ఏమనగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు తన భార్యను తన యొక్క చీర కొంగుతో మెడకు చుట్టి ఉరివేసి తన మీదనున్న బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లినారని దీని విషయమై ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసికొని దర్యాప్తు చేస్తున్నట్లు దేవునిపల్లి ఎస్సై రాజు తెలిపారు.

# 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల విద్యార్థులకు ఘన సన్మానం

**సూర్య ,నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణులైనందున గురువారం విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ విద్యార్థులకు ఘనంగా సన్మానించి అభినందించారు.మోడల్ స్కూల్కు చెందిన 33 మంది బాలురు, 63 మంది బాలికలు మొత్తం 96 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా మొత్తం 96 మంది విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణులైయ్యారు. దీంతో ప్రిన్సిపాల్ పాఠశాలలో పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానించి షీల్డ్లు అందించి అభినందించారు. మున్ముందు కష్టపడి చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కాయకల్ప బృంద సభ్యులు

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం కాయకల్ప బృందా సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అలాగే ఆసుపత్రిలో నిలువ ఉన్న మందుల వివరాలను ఫార్మసిస్టును అడిగి తెలుసుకున్నారు. వివిధ వ్యాధిగ్రస్తులు వ్యాధి నిర్ధారణకు ఆస్పత్రికి వస్తే వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా, వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలని ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీని ఆదేశించారు. ఆస్పత్రిలో అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని, ఆస్పత్రిని మరింత అభివృద్ధి చేసుకునేందుకు కాయకల్ప ద్వారా నిధులు విడుదల చేసేందుకు ఉన్నతాధికారులకు నివేదిక సమర్పిస్తామని కాయకల్ప బృంద సభ్యురాలు డాక్టర్ సాయి ఈశ్వరి చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యురాలు హెమిమా, ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఫార్మసిస్ట్ స్వామి, స్టాఫ్ నర్స్ హరిత సిబ్బంది ఉన్నారు.

# పదవ తరగతి మండల టాపర్కు సన్మానం

**సూర్య- బిక్కనూర్**



పదవ తరగతి ఫలితాలలో 578 మార్కులతో మండల స్థాయిలో టాపర్ గా నిలిచిన మండల కేంద్రంలోని చైతన్య విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థి విఘ్నేష్ గౌడ్ ను పాఠశాల యాజమాన్యం గురువారం అభినందించింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బూర్ల రేణు కుమార్ మాట్లాడుతూ ఎప్పటిలాగే తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు ఉత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమని, విగ్నేష్ గౌడ్ భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జక్కుల అశోక్ యాదవ్ విద్యార్థి తండ్రి సంతోష్ గౌడ్ పాల్గొన్నారు.

# బోధన్ షుగర్ ప్యాక్టరీని తెరిపించండి

## - మేడే సందర్భంగా కార్మిక నాయకుల డిమాండ్

**సూర్య బోధన్**

భారత కమ్యూనిస్టు పార్టీ మార్కిస్ట్ సిపిఐఎం బోధన్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో బోధన్ మండలంలోని ఏరాజ్‌పల్లి గ్రామంలో సిపిఎం పార్టీ బోధన్ ఏరియా కమిటీ సభ్యులు బాలయ్య జెండా ఆవిష్కరించారు. ఊట్పల్లి గ్రామంలో సిపిఎం పార్టీ జెండాను పార్టీ మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి దండు సాయిలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆసరి లింగంచ, సుంకరి లక్ష్మీ, దాసి గోపి, బిల్లా కాశీనాథ్, సంజయ్, తలారి మంగేష్కర్, ప్రభాస్, దండు రాణి, దండు స్వరూప, రాజేష్, మహేష్, రాములు, భూమేష్, ఎల్లయ్య, దాసు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐఎం పార్టీ బోధన్ ఏరియా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు ఏశాల గంగాధర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మేడే శ్రామికుల యొక్క పండగ, కులాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా కష్టపడి శ్రమతో బ్రతికే ప్రతి మనిషి చేసుకునే గొప్ప పండగ అన్నారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఆరోజు ఉన్నటువంటి ప్రభుత్వంపైన కార్మిక వర్గం 18 గంటల పని సమయానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. అమెరికాలో ఉన్నటువంటి



ప్రభుత్వం కార్మికులపైన పెద్ద ఎత్తున పోలీసులతో కాల్పులు జరపగా, అనేకమంది కార్మికులు మరణించారన్నారు. కార్మికుల రక్తం నుండి ఏర్పడిన ఎర్రజెండానే వారి స్ఫూర్తిగా నేటి వరకు మేడేను నిర్వహించుకోవడం ప్రపంచవ్యాప్తంగా జరుగుతుంది, కానీ నేటి పాలకులు ఆరోజు సాధించుకున్న కార్మికుల రైతుల వ్యవసాయ కూలీల హక్కులను కాలరాసి పరిపాలన చేస్తూ ప్రజావ్యతిరేక విధానాలు కొనసాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నేడు బోధన్ పట్టణంలోని ఆసియా ఖండంలోని ప్రాముఖ్య మైనటువంటి షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడంలో గత తెలుగుదేశం, టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ అన్ని ప్రభుత్వాలు అన్ని పార్టీలు విఫలమైనాయని, ఎన్నికలలో ఇచ్చి హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత మరిచిపోయి రాజభోగాలు అనుభవిస్తూ రైతులను కార్మికులను ప్రజలను మోసం చేస్తున్నాయని దుయ్యబట్టారు. ఇప్పటికే అనేకమంది కార్మికులు జీతాలు లేక ఆర్థిక పరిస్థితుల భారంతో ఆడపిల్లల పెళ్ళిళ్ళు చేయకుండా అనారోగ్యంతో మరణించారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికులకు రావలసిన బకాయి వేతనాలు సెటిల్మెంట్లు అన్ని పూర్తి చేసి షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మే ఒకటో తేదీన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య పుట్టిన దినం మే 19న మరణించిన దినం సుందరయ్య దక్షిణ భారతదేశ పార్టీని స్థాపించి మొదటి కార్యదర్శిగా ఉన్నారని, అలాగే దేశంలో మొట్టమొదటి ప్రతిపక్ష నేతగా కూడా పార్లమెంటులో పాత్ర పోషించారన్నారు. తనకున్న 50 ఎకరాల భూములను పేదలకు పంచి ప్రజల పక్షాన నిస్వార్థంగా సేవ చేశారని, తన భార్య లీలావతి తాను ఇద్దరు కూడా పిల్లలు కాకుండా ఆపరేషన్ చేయించుకుని దేశంలో ఉన్న ప్రజలే తమ పిల్లలుగా భావించి సేవ చేశారన్నారు. పిల్లలు ఉంటే స్వార్థం వస్తుందని ఉద్దేశంతో భార్యాభర్తల జీవితాలు అంకితం చేసి ప్రజలకు అర్పించిన గొప్ప దంపతులని కొనియాడారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని రాబోయే కాలంలో సిపిఐఎం పార్టీని బలోపేతం చేసి ప్రజల పక్షాన కార్మికుల పక్షాన రైతుల పక్షాన ఉద్యోగుల పక్షాన పోరాటాలు నిర్వహించి భారత దేశంలో సిపిఎం పార్టీని అధికారంలో తేవడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. అర్పించే నిజమైన నివాళి కూడా అదే అన్నారు.

# ఈ నెల7వ తేదీ నుండి ఆర్టీసీ సమ్మె పోస్టర్లవిష్కరణ

## - పాల్గొన్న పలు సంఘాల నాయకులు టి జి ఎస్ ఆర్ టి సి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

టీజీఎస్ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ కామారెడ్డి డిపో ఆధ్వర్యంలో ఈనెల మే 7 తేదీన మొదటి డ్యూటీ నుండి జరుగు సమ్మెను జయప్రదం చేయాలని పోస్టర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అడిషనల్ సెక్రెటరీ వెంకట గౌడ్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలియం చేయాలని, ట్రేడ్ యూనియన్ లపై ఆంక్షలు ఎత్తివేయాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, 2017 సంవత్సర వేతన సవరణ బకాయిలు చెల్లించాలని, కొత్త అలవెన్సు అమలు చేయాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు 2017 వేతన సవరణ జరిగి అన్ని బకాయిలు చెల్లించాలని, 2021,2025 వేతన సవరణలు అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని,



సిబ్బందిపై అధిక పని భారాలు తగ్గించాలని, ఎంటి డబ్బ్యూ యాక్టును అమలు చేయాలని, బ్రీత్ ఎనలైజర్ టెస్ట్ కారణంగా నిరపారాదులైన డ్రైవర్లను శిక్షించరాదని వారిని వైద్య పరీక్షలకు పంపాలని, మహాలక్ష్మి పథకం అమలు జరిగే తప్పులకు సిబ్బందిని అక్రమంగా శిక్షించరాదని అన్నారు. ఎలక్ట్రిక్ బస్సులను కేంద్రం ప్రభుత్వం పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు కొని ఆర్టీసీకి ఇవ్వాలని, కారుణ్య నియామకాలు రెగ్యులర్ ప్రతిపాదన కింద పని చేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని అదే బస్సుల మరియు ఎలక్ట్రిక్ బస్సుల డ్రైవర్లను ఇతర సిబ్బందిని ఆర్టీసీలోనికి తీసుకోవాలని 2019 సమ్మె కాలంలో ఉద్యోగులపై నమోదు చేసిన పోలీస్ కేసులను ఎత్తివేయాలని, పిఎఫ్, సిపిఎస్ నుండి యజమాన్యం వాడుకున్న డబ్బులను వాటితో సహా చెల్లించాలని, ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ పేరు మీద పనిచేస్తున్న అధికారులను సూపర్వైజర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ గౌడ్ మూర్తి, బాలాగౌడ్, శేఖర్,ప్రేమ్ కుమార్, గిరి, బుచ్చిరెడ్డి, అంజయ్య, శ్యామ్,డిపో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆలయ డబ్బులు చోరీ చేసిన నిందితుడిపై చర్యలు తీసుకోవాలి

**సూర్య- భిక్కనూర్**

మండల కేంద్ర శివారులోని సిద్ది రామేశ్వర ఆలయంలో గత నెల 22వ తేదీన భక్తులు సమర్పించిన కట్న కానుకల హుండీ లెక్కింపు సందర్భంగా ఆలయంలో ఎలక్ట్రీషన్ గా పనిచేస్తున్న బాల్యాల లక్ష్మీనారాయణ భక్తులు సమర్పించిన డబ్బులను దొంగతనం చేసిన ఇప్పటివరకు ఆలయ ఈవో శ్రీధర్ చర్యలు తీసుకోకపోవడం పట్ల బిజెపి మండల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఆలయ ఈవో కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం సమర్పించారు. భక్తులు సమర్పించిన కట్న కానుకలను దొంగతనం చేసిన బల్యాల లక్ష్మీనారాయణపై పోలీస్ స్టేషన్‌లో ఇప్పటివరకు ఎందుకు ఫిర్యాదు చేయలేదని, డబ్బుల దొంగతనం విషయంలో ఇంకా ఎవరైనా ఆలయ ఉద్యోగుల హస్తం ఉంటే దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉద్యోగులు విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని, లేనిచో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## భార్య భర్తల గొడవలు మనస్థాపం చెంది బంగ్లా పైనుంచి దూకి యువతి ఆత్మహత్య

- భర్తపై కేసు నమోదు పోలీసుల దర్యాప్తు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జగ్గయ్యపేట మండలము, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన బండి ఏ పసుపులేటి పూజిత అను ఆమెకి, అదే మండలానికి చెందిన పసుపులేటి సాయి కి ఇచ్చి తేదీ 23/8/24 నాడు వివాహం జరిపించగా, వారిద్దరు కూడా కామారెడ్డి అశోక్ నగర్ లో నివాసం ఉంటున్నారు. అయితే గత కొన్ని రోజుల నుండి పసుపులేటి సాయి, వేరే ఒక ఆమెతో ఫోన్లో మాట్లాడుతున్నాడనే విషయం మీద అతని భార్య అయిన పూజిత అతడిని ప్రశ్నించగా, భార్యాభర్తల మధ్యన గొడవ జరిగిందని, అదేవిధంగా వివాహ సమయంలో ఒప్పుకున్న అర ఎకరం భూమి రిజిస్ట్రేషన్ చేసే విషయంలో కూడా గొడవ జరిగిందని, తేదీ 30-4-2025 నాడు రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో తన కూతురు పూజిత, అల్లుడు సాయి ఇద్దరు కూడా ఇదే విషయంలో గొడవ పడినారని, ఆ విషయాన్ని మనసులో ఉంచుకొని, తనని ప్రతి విషయంలో భర్త సాయి ఇబ్బంది పెడుతున్నాడని మనస్థాపం చెంది బిల్డింగ్ పైకి ఎక్కి తనంతట తానుగా గాని లేదా మరేదైనా కారణం చేతగాని, బిల్డింగ్ పైనుంచి కిందపడి తీవ్ర రక్త గాయాలు చనిపోయింది.

## నేటి కాంగ్రెస్ పార్టీ సమావేశానికి నాయకులు హాజరు కావాలి

**సూర్య- బిక్కనూర్**



నేడు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లాస్థాయి సమావేశానికి మండలం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో తరలివెళ్లి విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్, ఎమ్మెల్యేలు మదన్ మోహన్ రావు, పోచారం శ్రీనివాస్ రెడ్డి, తోట లక్ష్మీ కాంతారావు, మాజీ ఎమ్మెల్యేలు ఏనుగు రవీందర్ రెడ్డి, యూసుఫ్ అలీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు హాజరవుతారని నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లి విజయవంతం చేయాలని కోరారు.

## ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన బిజెపి నాయకులు

**సూర్య- బిక్కనూర్**



కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కులగణన చేయాలని నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఓబీసీ మోర్చా మండల శాఖ అధ్యక్షుడు చిన్నోళ్ల శంకర్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి గురువారం స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్,ప్రధాన కార్యదర్శి అత్తెల్లి తిరుమలేష్, ఉపాధ్యక్షులు నాగర్తి నరేందర్ రెడ్డి,అరిగె నర్సింలు,జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు యాదగిరి గౌడ్, ఏక్ నాథ్,రంజిత్, మెట్టుస్వామి, వినయ్ తదితరులు పాల్గొన్నారు

## ఉచిత పశు వైద్య శిబిరం


**సూర్య పిట్లం**



పెద్దకొడప్ గల్ మండలంలోని కాటేపల్లి గ్రామం లో గురువారం రోజున పశువులకు ఉచిత గాలికుంటు నివారణ ఉచితంగా టీకాలు వేసినట్లు పాల్గొన్నారు.డా.మణి కుమార్ ఆదేశాల మేరకు దేశాలు ఇవ్వడం జరిగింది. పశువులు- 187 దూడలు30 మేకలు 207మొత్తం - 394పశు వైద్య శాల సిబ్బంది కె. శ్రీనివాస్ గోపాల మిత కె. రవిందర్ మల్లప్ప పటేవ్, గాండ్ల పోచన్న రైతులు పాల్గొన్నారు.

## రెండు అనాధ శవాలకి అంత్యక్రియలు నిర్వహించిన ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ

**సూర్య ఇందూర్**



గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన గుర్తు తెలియని 2 అనాధ శవాలకి నేడు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 1వ టౌన్ పోలీస్ సిబ్బంది అనుమతితో సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది.నాగారంలోని క్రిస్టియన్ స్మశాన వాటికనందు ఓ అనాధ శవానికి క్రిస్టియన్ సంప్రదాయ పద్ధతిలో అక్కడి దైవ జనులు ప్రార్థనలు చేసి అనంతరం అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది మరియు మరొక అనాధ శవానికి సంబంధించి దుబ్బ రోడ్డులోని సార్వజనిక్ స్మశాన వాటికలో హిందు సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో 1వ టౌన్ సి.ఐ రఘుపతి మరియు ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.